క్లుప్తంగా

ప్రతిభతో ఉన్నతంగా ఎదగాలి



చల్లపల్లి: విద్యార్థులు ప్రతిభతో ఉన్నతంగా ఎదగాలని సీఐ సీహెచ్.నాగప్రసాద్ సూచించారు. స్థానిక ఎన్టీఆర్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన టెన్త్ టాపర్లను సత్కరించారు. 592 మార్కులు సాధించిన కనుపర్తి భావజ్ఞ సాయి, 592 మార్కులు సాధించిన వీ.సునన్న వెస్లీలను సత్కరించి రూ.2,500లు చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ప్రతినిధులు కైతేపల్లి దాస్, అడపా గురవయ్య, ఉప్పల సాంబశివరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి ఎన్నికల ప్రచారాలు

కృత్తివెన్ను: కృత్తివెన్ను మండలంలో గురువారం విజయీభవ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ బుధవారం తెలిపారు. ఉదయం ఒర్లగొందితిప్ప నుంచి యాత్ర ప్రారంభమై చెరుకుమిల్లి వరకు కొనసాగుతుందన్నారు. యాత్రలో పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము) పాల్గొంటారన్నారు.

నేడు గూడూరు మండలంలో..

గూడూరు: గూడూరు మండలంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా గురువారం ప్రచారం నిర్వహిస్తారని పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు పర్ణం పెదబాబు తెలిపారు. ఉదయం 8 ఆకులమన్నాడు, తుమ్మలపాలెం, నారికేడాలపాలెం గ్రామాల్లో ప్రచారం చేస్తారన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ



కోడూరు: మండలంలోని నరసింహపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కప్పుల రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో రవి కుటుంబ సభ్యులను యువనేత సింహాద్రి వికాస్ బుధవారం పరామర్శించారు. రవి కుటుంబసభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

5 నుంచి బ్రహ్మోత్సవాలు

గణపేశ్వరం(నాగాయలంక): కృష్ణా జిల్లా దివిసీమ గణపేశ్వరంలో అయ్య వంశీయులచే నిర్మితమైన అత్యంత ప్రాచీన చారిత్రక ప్రసిద్ధి గల దుర్గా–గణపేశ్వరస్వామి, సంగమేశ్వరస్వామి ఆలయాల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 5, 6, 7వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండల శ్రీరామచంద్ర మూర్తి(రాంబాబు) బుధవారం చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా 5న పుణ్యాహవాచన, మహాన్యాస పూర్వక ఏకాదశ వారాభిషేకాలు, పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెలను చేయడం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. 6న గణపేశ్వరస్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ వారాభిషేకాలు, ఎదుర్కోలు వేడుక అనంతరం రాత్రికి కల్యాణోత్సవం జరుగుతుంది. 7న రుద్ర హోమం, పూర్ణాహుతి, కొట్నాలు, వసంతోత్సవం, త్రిశూల స్నానం తదుపరి రాత్రికి రథోత్సవం, అన్నసమారాధన కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. కోలాటం, భక్తిగీతాలు, జానపద నృత్యాలు, సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు.

తీరప్రాంత గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



కోడూరు: వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణలో భాగంగా తీర ప్రాంత గ్రామాలకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని ఊటగుండం, ఇరాలి, రామకృష్ణాపురం గ్రామ ప్రజలకు మంగళవారం ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించారు. పైపులైన్ వెంట వచ్చే నీరు ఇంటి అవసరాలకు వినియోగించుకుంటామని, ట్యాంకర్ల ద్వారా వచ్చే నీరు తాగేందుకు ఉపయోగపడతాయని గ్రామస్తులు తెలిపారు. సొంత ఖర్చుతో ట్యాంకర్లు ఏర్పాటు చేసిన రమేష్ బాబు పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

కిచిడి మేనిఫెస్టోతో కూటమి ఎత్తుగడలు

నాగాయలంకలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి రమేష్‌బాబు విస్తృత ప్రచారం



నాగాయలంకలో ప్రచారం నిర్వహిస్తున్న సింహాద్రి రమేష్‌బాబు, పార్టీ నాయకులు

నాగాయలంక: కిచిడి మేనిఫెస్టోతో ప్రజలను మభ్యపెట్టేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు ఎత్తుగడలు వేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, ఆయన తనయుడు నియోజకవర్గం యువనేత సింహాద్రి వికాస్ బుధవారం మండిపడ్డారు. మేనిఫెస్టో అంటే ఎన్నికల తాయిలాలు కాదు, ప్రతి ఒక్క హామీ ఖచ్చితంగా అమలు పరిచే విధంగా ఉండాలని, ఆవిధంగా అమలు చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి దేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. మండల కేంద్రం నాగాయలంకలోని పల్లెపాలెంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి బుధవారం రమేష్‌బాబు, వికాస్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్ ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి మేనిఫెస్టోను మహిళలకు, వృద్ధులకు వివరించారు.

అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..

ఈ సందర్భంగా యువనేత వికాస్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రకటించిన మేనిఫెస్టో కేవలం ఓట్ల కోసం తాయిలాలు ఆశ చూపినట్లుందని ఎద్దేవా చేశారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీని గెలిపించే పటిష్టమైన మూడ్‌లో ఉన్నారని, ఇక ఎలాంటి తాయిలాలు ఆశించకుండా జగన్‌మోహన్‌రెడ్డిని గద్దెనెక్కించే దీక్షతో ఉన్నారని చెప్పారు. మళ్లీ రావాలి జగనన్న.. మళ్లీ కావాలి రమేష్ అన్న అంటూ యావత్ ప్రజలు సిద్ధమై ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. మే 13న జరిగే పోలింగ్‌లో అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి రమేష్‌బాబు, బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఇంటికీ వెళ్లి అభ్యర్థించారు. పారిశుద్ధ్య కార్మికులకు వికాస్ మేడే శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు సారథ్యంలో సాగిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది వెంకట నారాయణ(చిన్నారి), పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



లింగారెడ్డిపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న యువనేత సింహాద్రి వికాస్

లింగారెడ్డిపాలెంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

కోడూరు: అమలు కాని హామీలతో ప్రకటించిన కూటమి మేనిఫెస్టోను చూసి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని లింగాడ్డిపాలెం పంచాయతీలో రమేష్‌బాబు, యువనేత సింహాద్రి వికాస్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చంద్రబాబు ఒక్కటి కూడా అమలు చేయలేదని, మళ్లీ ఇప్పుడు మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని రమేష్‌బాబు అన్నారు. కూటమిలో ఉన్న బీజేపీ సైతం చంద్రబాబు రాజకీయాలను నమ్మే పరిస్థితి లేదన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు అందుబాటులో ఉన్న రమేష్‌బాబును గెలిపిస్తే ప్రజలకు మంచి చేస్తారని యువనేత వికాస్ అన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ గుర్రం బసవయ్య, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు చిట్టిప్రోలు బ్రహ్మారావు, కటకం కుటుంబరావు, సర్పంచి యలవర్తి నాంచారయ్య, ఎంపీటీసీ బడే గంగాధరరావు, దాసరి వెంకటేశ్వరరావు, బడే సూర్యనారాయణ, చిట్టిప్రోలు విజయభాస్కరరావు, అద్దంకి వేణుగోపాలరావు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అర్హులందరికీ స్థలాలిచ్చిన ఏకైక సీఎం జగన్

వక్కలగడ్డ(చల్లపల్లి): రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నివేశన స్థలాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి దేశ చరిత్రలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకుడు సింహాద్రి వికాస్ అన్నారు. బుధవారం రాత్రి వక్కలగడ్డ జగనన్న కాలనీలో నివాసితులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు వైఎస్సార్ సీపీకే మద్దతుగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ లంక హేమలత పాల్గొన్నారు.

జనరంజక పాలన వైఎస్ జగన్‌తోనే సాధ్యం

వైఎస్సార్ సీపీ పెడన అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము)



పెడన మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న ఉప్పాల రమేష్(రాము)

పెడన: జనరంజక పాలన వైఎస్ జగన్‌తోనే సుసాధ్యమని, పేద ప్రజల ఆర్థికాభ్యున్నతి మెరుగుపడుతుందని వైఎస్సార్ సీపీ పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము) అన్నారు. ఆయన పెడన మండలంలో విజయీభవ యాత్ర ద్వారా బుధవారం ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ యాత్రకు ముందు నడుపూరు గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట యాత్ర ప్రారంభమైంది. మెరికేపాలెం, నడుపూరు, కూడూరు, దావోజీపాలెం, దిరిశవల్లి, పెనుమల్లి, నేలకొండపల్లి, లంకలకలువగుంట, ఉరివి గ్రామాల్లో (రోడ్ షో)విజయీభవ యాత్ర ద్వారా ప్రచారం నిర్వహించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయండి..

ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని, మీ రుణం జన్మజన్మలకు తీర్చుకుంటూనే ఉంటానని స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతి పేదవారికి పార్టీలకు అతీతంగా లబ్ధిచేకూరిందని స్పష్టం చేశారు. పేదరికమే అర్హతగా అనేక సంక్షేమ ఫలాలను దళారులు లేకుండా నేరుగా అన్ని వర్గాలకు అందించారని, అటువంటి సీఎంను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును, ఎమ్మెల్యేగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. కరోనా సమయంలో రాష్ట్ర ప్రజలు కష్టాల్లో ఉన్నారని గుర్తించి సీఎం వైఎస్ జగన్ అండగా నిలిచారని, అటువంటి వ్యక్తికి ఈ ఎన్నికల సమయంలో మనమంతా తోడుగా అండగా నిలవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ రాజులపాటి వాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, నాయకులు రాజులపాటి అచ్యుతరావు, గరికిపాటి వెంకటరామానాయుడు, దావుభైరవలింగం, వజ్జీ విజయకుమారి, కాగిత వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి జగనన్న

బంటుమిల్లి: కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన పేదల పాలిట పెన్నిధి మన ముఖ్యమంత్రి జగనన్న ఒక్కరే అని ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రజాదీవెన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పి.వీరబాబు, మాజీ సర్పంచ్ కె.నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జె.పాండురంగారావు స్థానిక నాయకులు సాయిబాబు, బుజ్జిలు వెంట రాగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. తొలుత స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హారికకు ఘనస్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వి.చినబాబు, జెడ్పీటీసీ ఎం.వెంకటరమణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టి.శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ పి.బాబూరావు, వైస్ ఎంపిపి ఓ.చిన్నారిబాబు, సర్పంచ్ బండారు చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ జి.శేషగిరి, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మహేష్, నాయకులు బి.గాంధీ, పి.రామకృష్ణ, కె.నాగేశ్వరరావు, ఎం.నాగబాబు, కె.శ్రీనివాసరావు, ఎం.నాగేశ్వరరావు, పి.బుజ్జి, ఎం.రాజబాబు, ఎం.వెంకటేశ్వరరావు, సీహెచ్.రాధాకృష్ణ, షహనాజ్‌బేగం, పి.పుష్ప, జి.వి.రాజు, రాంకీ, బి.ఆంజనేయులు, ఎం.వెంకటేశ్వరరావు, బి.నాగార్జున, వై.మోహన్‌రావు, వై.ఆంజనేయులు, జి.కొండలరావు, జి.నాని, జె.కనకరాజు, జె.అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుడ్డోడా.. దీవించరా !



చిన్నారితో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

కృత్తివెన్ను: చిన్నారులు కనిపిస్తే ఆమెలో ఒక్కసారిగా కన్నతల్లి ప్రేమ తన్నుకొస్తుంది.. వెంటనే వారిని ఆలింగనం చేసుకుని చేతుల్లోకి తీసేసుకుంటుంది.. ప్రేమగా పలకరించి ముద్దు చేస్తుంది.. ఎన్నికల ప్రచారంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తీరు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ప్రచార పర్వంలో భాగంగా ఆమె భర్త ఉప్పాల రమేష్(రాము) పెడన నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ తరుపున పోటీ చేస్తున్నారు. దీంతో రాముకు మద్దతుగా హారిక విస్తతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తు ప్రచారంలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకుంటుంది. బుధవారం మల్లేశ్వరం ప్రచారంలో ఇదిగో ఓ చిన్నారిని ఎత్తుకుని బాల వాక్కు బ్రహ్మవాక్కు అంటారు కదా ''దీవించరా బుడ్డోడా'' అన్నారు.

మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు వైఎస్ జగన్

బందరు అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కిట్టు



మేమంతా నీ వెంటే అంటూ పేర్ని కిట్టుకు మద్దతు తెలుపుతున్న గంటలమ్మపాలెం మహిళలు



పేర్ని కిట్టును గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

కోనేరుసెంటర్: రాష్ట్రంలో మాట తప్పని, మడమ తిప్పని ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బందరు అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి(కిట్టు) తెలిపారు. మండల పరిధిలోని అరిశేపల్లి పంచాయతీ శివారు గంటలమ్మపాలెం గ్రామంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిట్టు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీకి అఖండ మెజార్టీని అందజేయాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలుచేసిన విధంగానే ఈ సారి అమలు చేస్తారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఏవైతే ప్రకటించాడో అవన్నీ అమలుపరచి ప్రజా నాయకుడిగా మరోసారి ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకుంటారని చెప్పారు. ప్రతిపక్షాలు ప్రకటించిన విధంగా అమలుకాని పథకాలను అమలు చేస్తామంటూ ప్రజలను మోసం చేసే తత్వం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేదన్నారు. ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును, ఎమ్మెల్యేగా తనను ప్రతి ఒక్కరు ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అరిశేపల్లి పంచాయతీ గ్రామ ఇన్‌చార్జి చండిక అజయ్, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేర్ని కిట్టుకు అడుగడుగునా బ్రహ్మరథం

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సీపీ మచిలీపట్నం అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కష్ణమూర్తి (కిట్టు) బుధవారం నగరంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఒకటో డివిజన్ నుంచి ఐదో డివిజన్ వరకు భారీ స్థాయిలో రోడ్ షో చేపట్టారు. వార్డుల్లో పేర్ని కిట్టు రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గజమాలలు వేస్తూ, హారతులు ఇస్తూ, పూల వర్షం కురిపిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. రానున్న ఎన్నికల్లో మీ విజయం తథ్యమంటూ కిట్టును ఆశీర్వదించారు. ప్రచార కార్యక్రమంలో నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, డెప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. పేర్ని కిట్టు రోడ్ షో సందర్భంగా నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

దివ్యాంగులకు ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ



వెంకటాపురం(మోపిదేవి): ప్రభుత్వం నుంచి పింఛన్లు అందుకుంటున్న అర్హులైన లబ్ధిదారులకు వారి బ్యాంక్ అకౌంట్‌లోనే నగదు జమచేసినట్లు ఎంపీడీవో కె.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. పింఛన్ల పంపిణీ విధానాన్ని ఆయన పరిశీలించారు. దివ్యాంగులు, బ్యాంకు అకౌంట్‌కు ఫోన్ నెంబర్ లింక్ చేయనివారు, మంచంపై లేనివారికి వారి ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు.

ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనండి

జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ, అధికారులు

చిలకలపూడి(మచిలీపట్నం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మే 13వ తేదీ పోలింగ్ రోజున ప్రజాస్వామ్య పండుగలా భావించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు నగరంలోని సాయిబాబా గుడి వద్ద నుంచి మునిసిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ మునిసిపల్ కార్యాలయం వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని తెలుపుతూ సంతకం చేసేలా సైన్ బోర్డును ఏర్పాటు చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని తెలిపేలా ప్రతి ఒక్క ఓటరు సంతకం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఆర్డీవో ఎం.వాణి, డీసీవో ఫణికుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎం.పద్మావతి, డీఎస్‌వో వి.పార్వతి, సీపీవో గోపాలకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి జగనన్న పెద్ద పీట



చిట్టూర్పు జోడుగూడెంలో గ్రామస్తులతో ఎమ్మెల్యే సింహాద్రి కుమార్తెలు ఉజ్వల, నిశ్చల

చిట్టూర్పు(ఘంటసాల): అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అందరూ మరోసారి పట్టం కట్టాలని సింహాద్రి ఉజ్వల, నిశ్చల అన్నారు. మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామంలోని జోడుగూడెం, నేతగానిమాలపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కుమార్తెలు ఉజ్వల, నిశ్చలలు స్థానిక నేతలతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించి మరోసారి జగనన్న ముఖ్యమంత్రి అయితే నవరత్నాలు ప్లస్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జరిగే ఆర్థికాభివృద్ధిపై అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులకు మీ అమూల్యమైన రెండు ఓట్లు సీలింగ్ ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ముందుగా నేతగానిమాలపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సింహాద్రి నిశ్చల పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఎంపీటీసీ కొడాలి నాగార్జున, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్లు తాతినేని కృష్ణారావు, పరుచూరి రామకృష్ణ, గ్రామపార్టీ నేత దాసరి కుటుంబరావు, వైఎస్సార్‌సీపీ సేవాదళ్, రైతు విభాగం అధ్యక్షులు దిరిశం పిచ్చేశ్వరరావు, మూల్పూరి వెంకయ్య, నాయకులు చిట్టూరి రమేష్, పెదపూడి ఇమ్మానుయేలు, సీహెచ్.వాసుదేవరావు, బి.సుబ్రహ్మణ్యం, కె.బాలు, గోపి, బి.వెంకటాద్రి, మురళీ, నరసింహ, డి.రామకృష్ణ, కె.నాగరాజు, కె.సుబ్రహ్మణ్యం, సీహెచ్.కోటతాత, శ్రీనివాసరావు, ఏడుకొండలు, పి.బన్ను, కె.ఆదిశేషు, సీహెచ్.ఆదిశేషు, యు.నాగేశ్వరరావు, ఆర్.రాంబాబు, టి.వెంకటేశ్వరరావు, ఎస్.సత్యం, జి.శ్రీనివాసరావు, ఏ.భాస్కరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ట్రేడ్ యూనియన్ నాయకులు

కోనేరుసెంటర్: మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల వ్యాప్తంగా మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బందరు నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు యెగ్గోని గాంధీ, మునిసిపల్ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్ షేక్ సిలార్‌దాదా మాట్లాడారు. పార్టీ నియోజకవర్గ మండల కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, మాజీ జెడ్పీటీసీ లంకే వెంకటేశ్వరరావు, అర్బన్‌బ్యాంకు మాజీ చైర్మన్ బొర్రా విఠల్, నాయకులు తప్పిట రాజు, పట్నాల కిషోర్, కార్పొరేటర్ బేతపూడి రవి ఉన్నారు.

పెడన: పట్టణంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు కట్టా హేమ సుందరరావు ఆధ్వర్యంలో బ్రహ్మపురం వివేకానంద పార్కు వద్ద మేడే జెండాను ఎగరవేశారు. అనంతరం బ్రహ్మపురం నుంచి ర్యాలీగా బయలుదేరి బంగ్లా స్కూల్, స్థూపం వద్ద హమాలీ ప్లాట్‌ఫాం రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శివ, ఎండీ ఇస్సాక్‌లు జెండా ఎగరవేశారు. బస్టాండ్ దగ్గర మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బళ్ల గురునాథరావు జెండాను ఆవిష్కరించారు. 200 మంది కార్మికులకు రెడ్ టవల్స్ పంపిణీ చేశారు.

గూడూరు: మండల కేంద్రమైన గూడూరులో సీఐటీయూ, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.

అవనిగడ్డ: ఎన్నికల కోడ్ నేపథ్యంలో మేడే వేడుకలు సాదాసీదాగా జరుపుకున్నారు. ఎస్‌బీకె భవనం వద్ద మెరకనపల్లి విష్ణు, లిబరేషన్ నాయకుడు మారుబోయిన పులేంద్రరావు, న్యాయవాది పర్చూరి రాఘవేంద్రరావు జెండా ఎగుర వేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద రిక్షా కార్మికులు పార్కు వద్ద విఘ్నేశ్వర కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, టీటీడీ కల్యాణ మండపం వద్ద మేడే జెండా ఎగురవేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు.

నాగాయలంక: సీఐటీయూ, రైతుకూలీ సంఘం, భగత్ సింగ్ ఆటో కార్మికుల యూనియన్, అంబేడ్కర్ రిక్షా కార్మికుల సంఘం తదితర ప్రజాసంఘాల అధ్వర్యంలో వేర్వేరుగా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగాయలంక ప్రధాన సెంటర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం, వెల్డర్స్ సంక్షేమ సంఘం కార్మికుల నేతృత్వంలో జరిగిన కార్యక్రమాల్లో కార్మిక సంఘాల అరుణ పతాకాలను స్థానిక సీఐటీయూ సీనియర్ నేత కన్నా రాజు ఎగురవేశారు. కృష్ణానది తీరం, అంబేడ్కర్ నగర్‌లో రైతుకూలీ సంఘం జరిపిన మేడే వేడుకలో సంఘం జిల్లా కోశాధికారి తలశిల లీలామనోహర్ అరుణ పతాకం ఆవిష్కరించారు.

చల్లపల్లి: అన్ని రంగాల కార్మికులు నిత్య చైతన్యవంతులుగా ఉండాలని సీపీఎం నియోజకవర్గ నాయకులు వాకా రామచంద్రరావు అన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటరులో మేడే వేడుకలు నిర్వహించి, పతాకాన్ని ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరిముల్లా, వెనిగళ్ల వసంతరావు పాల్గొన్నారు.